ఆర్‌బిఐ/2006-07/92

ఎ.పి. (డిఐఆర్‌సిరీస్) సర్క్యులర్ నెం-4.

అన్ని కేటగిరీ-1 అధీకృత డీలరు బ్యాంకులకు,

అమ్మా/అయ్యా,

## డిరవేటివ్ సెగ్మెంట్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) లావాదేవీల అనుషంగిక నిర్వహణ

ఎప్పటికప్పుడు సవరింపబడిన, జులై 07, 2004నాటి నోటిఫికేషన్ నెం. ఫెమ.120/2004-ఆర్.బి. ద్వారా జారీ చేసిన విదేశీ మారిక నిర్వహణ (విదేశీ సెక్యూరిటీ జారీ/బదిలీ) నిబంధనలు, 2004 మరియు మే 03, 2000నాటి నోటిఫికేషన్ నెం. ఫెమ.20/2000-ఆర్.బి. ద్వారా జారీ చేయబడిన విదేశీ మారిక నిర్వహణ (భారతదేశం వెలుపల నివసించే వ్యక్తిచే జారీ/బదిలీ చేసిన సెక్యూరిటీ) నిబంధనలు, 2000లను కేటగిరీ-1 అధీకృత డీలర్లు గమనించవలెనని సూచించడమయినది.

2. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తో సంప్రదింపుల అనంతరం, ఎఎఎ రేటింగులుగల విదేశీ సావరిన్ సెక్యూరిటీలకు భారతదేశంలో గుర్తించబడిన స్టాక్ ఎక్స్చేంజిలలో డిరవేటివ్ సెగ్మెంట్‌లోని లావాదేవీలకు అదనంగా (కొల్లాటరల్) ఇచ్చేందుకు ఎఫ్ఐఐ లకు అనుమతించడమయినది. ఈ విషయంలో కార్యానువర్తనకు సంబంధించిన మార్గదర్శకాలను 'సెబి' జారీ చేస్తుంది. ఆ తరువాత, భారతదేశంలో గుర్తించబడిన స్టాక్ ఎక్స్చేంజీలు భారతీయ రిజర్వు బ్యాంకు, విదేశీ మారిక విభాగం, కేంద్ర కార్యాలయం ముంబయి - 400001 వారిని, విదేశీ మారిక నిర్వహణ చట్టం, 1999 ప్రకారం అవసరమైన ప్రత్యేకానుమతుల కోసం సంప్రదించవలసి ఉంటుంది.

3. మే 03, 2000నాటి నోటిఫికేషన్ నెం. ఫెమ.20/2000-ఆర్.బి. ద్వారా జారీ చేయబడిన విదేశీ మారిక నిర్వహణ (భారతదేశం వెలుపల నివసించే వ్యక్తిచే జారీ/బదిలీ చేసిన సెక్యూరిటీ) నిబంధనలు, 2000కు అవసరమైన సవరణలు విడిగా జారీచేయబడుతుంది.

4. ఎ.డి. బ్యాంకులు ఈ సర్క్యులర్ లోని విషయాంశాలను వారి పరిధిలోని వినియోగదారులకు తెలియపరచగలరు.

5. సర్క్యులర్‌లో పేర్కొన్న నిర్దేశాలు విదేశీ మారిక నిర్వహణ చట్టం, 1999 (1999 యొక్క 42వ) 10 (4) మరియు 11 (1) సెక్షన్‌ల ప్రకారం, మరి ఏ ఇతర చట్టం ద్వారా అయినా, అవసరమైన అనుమతులు/ఆమోదాలు ఏమయినా ఉన్నట్లయితే, వాటికి భంగంకలగకుండా జారీ చేయబడినవి.

మీ విశ్వాసపాత్రుడు

(సలీం గంగాధరన్)

చీఫ్ జనరల్ మేనేజర్‌ఇన్‌ఛార్జి